# ప్రచార జోష్‌లో నల్లసూర్యులు

- బీఆర్ఎస్‌కు మద్దతుగా టీబీజీకేఎస్ ప్రచారబాట
- భూపాలపల్లిలో గనులు, డిపార్ట్‌మెంట్ల వారీగా కమిటీలు
- ప్రత్యేకంగా కో ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు
- అటు గనులు.. ఇటు కార్మికుల ఇండ్ల వద్దకు..
- సాధించిన హక్కులు వివరిస్తూ విస్తృత ప్రచారం
- కారుణ్య నియామకాలపై కార్మికుల్లో ఆనందం
- కారుకే జై కొడుతున్న కార్మిక కుటుంబాలు


భూపాలపల్లి ఏరియాలోని 5వ గనిపై ప్రచారం నిర్వహిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : జయశంకర్ జిల్లా కేంద్రంలో భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు, కార్యకర్తలు ప్రచార బాట పట్టారు. సీఎం కేసీఆర్ అండతో టీబీజీకేఎస్ సాధించిన హక్కులను కార్మికులు, కార్మిక కుటుంబాలకు వివరిస్తూ అటు బొగ్గు గనులపై, ఇటు కార్మిక వాడల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందుకోసం ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్లపై ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ముఖ్యంగా కార్మిక వాడల్లో కారుణ్య నియామకాలపై మంచి స్పందన లభిస్తున్నది. ఇప్పటికే ఎమ్మెల్యే గండ్ర, టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి ఎన్నికల ప్రచారానికి సన్నద్ధం చేశారు. సాధించిన హక్కుల జాబితాను తయారు చేయడంతో పాటు జాతీయ కార్మిక సంఘాలు కాలరాసిన హక్కుల జాబితాను తయారు చేసి ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థికే ఓటు వేసి గెలిపించి సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తామని కార్మికులు, కార్మిక కుటుంబ సభ్యులు స్పష్టం చేస్తున్నారు.

### కమిటీల ఏర్పాటు

ఎన్నికల్లో సమన్వయంతో ప్రచారం నిర్వహించేందుకు టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు బడితెల సమ్మయ్య ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్లతో పాటు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. కేటీకే 1 ఇంక్లైన్‌లో గడిపె చక్రపాణి, కొలిపాక నర్సింగరావు, అన్నాడి మల్లారెడ్డి, 2 ఇంక్లైన్‌లో నరెడ్ల సంపత్, రాయిశెట్టి కనుకయ్య, అడిగొప్పుల సమ్మయ్య, 6 ఇంక్లైన్‌లో చల్లా జక్కిరెడ్డి, ఐలయ్య, ఓసీ 2 లో రత్నం సమ్మిరెడ్డి, భాగోతుల కుమారస్వామి, బర్ల నారాయణ, 8 ఇంక్లైన్‌లో ఆర్ శంకర్, బత్తుల వెంకటేశ్వర్లు, జగత్‌రావు, ఓసీ 3లో మాదాసు సుదర్శన్, దామెర వెంకటస్వామి, వర్క్ షాపు, స్టోర్‌లో కే రాజిరెడ్డి, గుర్రాల రవికుమార్, ఎన్ మల్లారెడ్డి, ఎస్అండ్‌పీసీ డిపార్ట్‌మెంట్‌లో ఎనుగంటి శంకర్‌రెడ్డి, కాసూరి సంపత్, ఏరియా దవాఖాన లో వంశీ, ఓరుగంటి రమేశ్, క్లరికల్ డిపార్ట్‌మెంట్‌లో వామన్ పటేల్, వామన్‌రావు, రూప్ సింగ్, టెక్నికల్‌లో హేమా నాయక్‌తో కమిటీలు ఏర్పాటు చేశారు. కమిటీల్లో ఫిట్ సెక్రటరీలు, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు, యూత్ వింగ్, మహిళా వింగ్ సభ్యులు ఉంటారు. అలాగే దేవరకొండ మధుకు ఆఫీస్, మీడియా బాధ్యతలు అప్పగించారు. వీటితో పాటు సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశారు. సభ్యులుగా తుమ్మేటి రఘోత్తం రెడ్డి, నల్లబెల్లి సదానందం, సమ్మిరెడ్డి, వారణాసి గౌరీపతిశర్మ, మిరపాల నర్సింగరావును నియమించారు.

### సాధించిన హక్కులతో ప్రచారం

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాధించిన హక్కులను వివరిస్తూ బీఆర్ఎస్ అభ్యర్థికి ఓటు వేయాలని నాయకులు కార్మికులు, వారి కుటుంబ సభ్యులను అభ్యర్థిస్తున్నారు. భూపాలపల్లిలో కేటీకే 1,5,6,8 భూగర్భ గనులతో పాటు రెండు ఓసీలు, డిపార్టుమెంట్లలో సుమారు 5,600 మంది కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. కాగా, ఏరియాలో కార్మిక కుటుంబాల నుంచి సుమారు 20 వేలకు పైగా ఓట్లు ఉన్నాయి. కార్మికులు, కార్మిక కుటుంబాలకు చెందిన ఓట్లను బీఆర్ఎస్ అభ్యర్థి గండ్రకు వేయాలని టీబీజీకేఎస్ నాయకులు అభ్యర్థిస్తున్నారు. అనాదిగా వస్తున్న వారసత్వ ఉద్యోగాల హక్కులను జాతీయ కార్మిక సంఘాలు హరించి వేశాయని, ఈక్రమంలో ఆ సంఘాల మాతృ పార్టీలు నోరుమెదపకపోయాయని కార్మిక కుటుంబాలకు వివరిస్తున్నారు. సీఎం కేసీఆర్ వారసత్వ ఉద్యోగాలను తీసుకు రాగా అనేక ఆటంకాలు సృష్టించారని, అయినప్పటికీ కారుణ్య నియామకాల పేరుతో వారసత్వ ఉద్యోగాలను తీసుకువచ్చారని, ఇందులో కార్మికుల కుమార్తెలకు సైతం అవకాశం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. లాభాల వాటా 16 శాతం ఉండేదని ఇప్పుడు 36 శాతానికి పెంచి ఇచ్చారని, గైర్హాజరుతో డిస్మిస్ అయిన కార్మికులకు గండ్ర జోక్యంతో సీఎం కేసీఆర్ ఉద్యోగాలు ఇప్పించారని ఇలా సాధించిన అనేక హక్కులను టీబీజీకేఎస్ నాయకులు వివరిస్తున్నారు. దీంతో కార్మికుల నుంచి అనూహ్య స్పందన లభిస్తున్నది. ముఖ్యంగా కారుణ్య నియామకాలు తమ కుటుంబాలకు అండగా నిలిచాయని, ఇందుకోసమైనా మేము బీఆర్ఎస్‌కు ఓటు వేస్తామని స్పష్టం చేస్తున్నారు.

# ఎన్నికల ప్రక్రియ ప్రారంభం

- నోటిఫికేషన్ జారీ చేసిన రిటర్నింగ్ అధికారి
- నామినేషన్ ప్రక్రియ పరిశీలనకు ఎన్నికల వ్యయ పరిశీలకులు
- ములుగు నియోజకవర్గానికి నియమితులైన వాగీశ్‌కుమార్‌సింగ్
- 2,20,886 మంది ఓటర్ల కోసం 303 పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు


ములుగు నియోజకవర్గ వివరాలను ఎన్నికల పరిశీలకుడికి వివరిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, చిత్రంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి అంకిత్, ఎస్పీ గౌష్‌ఆలం

ములుగు, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ములుగు అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠితో పాటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అంకిత్ శుక్రవారం ప్రారంభించారు. కేంద్ర ఎన్నికల సంఘం ములుగు నియోజకవర్గానికి ఎన్నికల వ్యయ పరిశీలకుడిగా వాగీష్ కుమార్‌సింగ్‌ను నియమించగా ఆయన సైతం విధుల్లో చేరారు. శుక్రవారం నుంచి ఈ నెల 10 వరకు జరగనున్న నామినేషన్ ప్రక్రియను ఎన్నికల పరిశీలకుడు పరిశీలించనున్నారు. ములుగు నియోజకవర్గంలో 9మండలాలు ఉండగా మొత్తం 2,20,886 ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అధికారులు 303 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఇందులో మహిళా ఓటర్లు 1,12,277 ఉండగా 1,08,588 మంది పురుషులు, 21మంది ట్రాన్స్‌జెండర్లు ఉన్నారు. మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో 8,627 ఓటర్ల కోసం 17 పోలింగ్ స్టేషన్లు, కొత్తగూడ మండలంలో 22,567 ఓటర్ల కోసం 38 పోలింగ్ స్టేషన్లతో పాటు ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో 3,7034 ఓటర్ల కోసం 46పోలింగ్ స్టేషన్లు, ఏటూరునాగారం మండలంలో 22,374 ఓటర్ల కోసం 28 పోలింగ్ స్టేషన్లు, తాడ్వాయిలో 17,298 ఓటర్ల కోసం 26, గోవిందరావుపేటలో 23,666 ఓటర్ల కోసం 35, వెంకటాపూర్‌లో 31,298 ఓటర్ల కోసం 40 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ములుగు మండలంలో అత్యధికంగా 49,108 ఓటర్ల కోసం 59 పోలింగ్ స్టేషన్లు అత్యల్పంగా కన్నాయిగూడెం మండలంలో 8,914 ఓటర్ల కోసం 14 పోలింగ్ స్టేషన్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఎన్నికలు నవంబర్ 30న జరగనుండగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవీఎం గోదాంల నుంచి పోలింగ్‌కు ముందు రోజు 29న ఈవీఎంలను ఎన్నికల అధికారులకు పంపిణీ చేయనున్నారు. డిసెంబర్ 3న కలెక్టరేట్‌లోని ఈవీఎం గోదాంలో కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు విడుదల చేసేందుకు అధికారులు పూర్తి స్థాయిలో సమాయత్తం అయ్యారు.

### నోటిఫికేషన్ జారీ చేసిన రిటర్నింగ్ అధికారి

ములుగు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో అంకిత్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి శుక్రవారం ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. శుక్రవారం నుంచి 10వ తేదీ వరకు నామినేషన్లను ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11 మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ పత్రాలు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వద్ద గాని, సహాయ రిటర్నింగ్ అధికారి వద్ద గాని పొంది రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు సమర్పించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైన శుక్రవారం తొలిరోజు ములుగు నియోజకవర్గంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని అధికారులు తెలిపారు.

## ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూం

భూపాలపల్లి రూరల్, నవంబర్ 3 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించేందుకు 9182893740 నంబర్ తో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు ఆ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలను అప్రమత్తం చేయడానికి, కల్తీ, అక్రమ మద్యం సరఫరా, నిల్వలపై ఫిర్యాదులు, సమాచారం కోసం ఎక్సైజ్ శాఖ రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబర్ 18004252523, జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి కార్యాలయంలో 9182893740 నంబర్ తో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వినియోగదారులు మద్యం దుకాణాల నుంచి కొనుగోలు చేసి దాని గురించి వెరిట్ మొబైల్ యాప్ ద్వారా స్కాన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. ఈ యాప్‌ను గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు, సమాచారం ఉంటే భూపాలపల్లి ఎక్సైజ్ సీఐ 8712659009, కాటారం ఎక్సైజ్ సీఐ 8712659011 నంబర్లకు కాల్ చేయవచ్చన్నారు.

## ఏటూరునాగారంలో ముగ్గురి బైండోవర్

ఏటూరునాగారం, నవంబర్ 3 : ఎన్నికల సందర్భంగా గతంలో జరిగిన గొడవలను దృష్టిలో పెట్టుకుని పలువురు రాజకీయ నాయకులను పోలీసులు ముందస్తుగా బైండోవర్ చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన ఈసం రామ్మూర్తి, మాదిరి రామయ్య, గుడ్ల దేవేందర్‌ను ఎంఆర్ఐ శ్రీనువాస్ ఎదుట హాజరుపర్చారు. బైండోవర్ పత్రాలను కానిస్టేబుల్ సుధాకర్ ఎంఆర్ఐ శ్రీనివాస్‌కు అందించారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**HMDA అప్రూవ్డ్ ప్లాటు**

★దసరా స్పెషల్ ఆఫర్! 5 గ్రా గోల్డ్ ఫ్రీ HMDA పరిధిలో ఇప్పుడే ఇల్లు కట్టుకొని ఉండటానికి తక్కువ ధరలోనే రెరా అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్, స్పాట్ రిజి: 8639545438.
NT-320354

**WANTED**




★హన్మకొండలోని ప్రముఖ లోన్స్ ఆఫీసు నందు పని చేయుటకు లేడీ టెలికాలర్స్ కావలెను. జీతం: 10,000/-, సంప్రదించండి సెల్: 9440805391.
NTW-00

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

**BUSINESS OFFER**

★ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468.
NT-320324

**PLOT FOR SALE**



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు అతి తక్కువ ధరలో ప్లాట్లు. 121 చ.గజాల ప్లాట్ రూ. 2 లక్షలు. సెక్యూరిటీ, ఫెన్సింగ్, గేటు, స్పాట్ రిజిస్ట్రేషన్. 8179608180.
NT-318000

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

| HANAMKONDA | WARANAGAL |
| --- | --- |
| 9182777563 | 9182777556 |
| 9182777618 | 9182777557 |
| 9182777213 | 9182777558 |

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565